## ప్యారీస్ ఒలింపిక్స్‌లో మరిన్ని పథకాలు సాధించాలి

రాయచోటి, ఆగస్టు 2, ప్రభాతవార్త:



ప్యారీస్ ఒలింపిక్స్ 2024లో మన క్రీడాకారులు మరిన్ని పథకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటిపట్టణంలోని తమ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఇండియా తరుపున వివిధ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుపైనే కాకుండా క్రీడల్లో కూడా రాణించి గొప్ప క్రీడాకారులుగా రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలని పేర్కొన్నారు. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్లో స్వప్నిల్ కుసాలే అసాధారణ నైపుణ్యం, పట్టుదలతో కాంస్య పతకం సాధించాడు. ఈ విజయం మన అథ్లెట్లు, కోచ్‌లు మరియు సహాయ సిబ్బంది కృషి మరియు అంకిత భావానికి నిదర్శనమని దేశానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో గౌస్‌బాషా, సాప్ కోచ్ చంద్రశేఖర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 03 ఆగష్టు 2024


## వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

బద్వేలు, ఆగస్టు 2 ప్రభాతవార్త :



పట్టణంలోని శివానగర్‌కు చెందిన లక్షుమ్మ అనే వృద్ధురాలు రూపరాంపేట శివాలయంకుంటలో ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న స్థానికులు వృద్ధురాలు లక్షుమ్మను కుంటలోనుంచి బయటకు తీసి ఒడ్డుకు చేర్చారు. విషయం పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేశారు. వృద్ధురాలు లక్షుమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారని ఎవరూ తనను పట్టించుకోవడం లేదని, తన బాగోగులు చూసేవారు లేరని మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకునేందుకు వచ్చిందని పోలీసులకు తెలిపింది. పోలీసులు లక్షుమ్మతో మాట్లాడిన తర్వాత వారి బంధువులకు సమాచారం ఇచ్చివారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

## రాష్ట్రషాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

- వైద్యానికి అధిక ప్రాధాన్యత
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- రాష్ట్రష క్రీడా యువజన శాఖామంత్రి మండిపల్లి

రాయచోటి, ఆగస్టు 2, ప్రభాతవార్త:



రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని సీఎం సీట్లో కూర్చున్నప్పుడు నుంచి ప్రజా ప్రతినిధులకు అభివృద్ధిపైన దృష్టి పెట్టాలని పదే పదే చెప్పే వారని రాష్ట్ర రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన రాయచోటిలోని పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అప్పుడే తాము అభివృద్ధి చేసిన వారమవుతామన్నారు. అదే విధంగా నక్కలవాళ్లపెల్లి వద్ద క్రికెట్ స్టేడియంను ఆయన పరిశీలించారు. అనంతరం అన్న క్యాంటీన్లను మళ్లీ తెరుస్తామని పేదల ఆకలి తీరుస్తామన్నారు. వైద్యులు, రోగులకు అందుబాటులో ఉండే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబునాయుడు వైద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు చాలా వరకు పేద వారు ఉంటారని వారిని ఆప్యాయంగా పలకరించి వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేసి కేనాల్‌కు సాగునీరు విడుదల



మైదుకూరు ఆగష్టు 2, ప్రభాతవార్త :

రాజోలి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి కేసి ఆయకట్టు రైతుల కలను నెరవేరుస్తానని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన రాజోలి ప్రాజెక్టు నుండి కేసి కాలువకు నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజోలి ప్రాజెక్టు నిర్మాణం రైతుల కళ అని అన్నారు. అలాంటి ప్రాజెక్టును పూర్తి చేసెందుకు కృషి చేస్తామని తెలిపారు.92వేల ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవశ్యకతతో కూడి ఉందని తెలిపారు.రాజోలి ద్వారా కేసి కేనాల్ నీటి పారుదలతో 51వేలకు పైగా ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు.రాజోలి టెండరు పేరు చెప్పి వైసిపి నాయకులు ఇసుకను అమ్ముకున్నారని ఆరోపించారు.గతంలో వైయస్.రాజశేఖర్ రెడ్డి, వైయస్. జగన్మోహన్‌రెడ్డిలు ముఖ్యమంత్రులుగా కేవలం శిలాఫలకాలకు మాత్రమే పరిమితులైయ్యారని తెలిపారు. జపాన్ నుంచి నిధులు తెచ్చి కాలువను ఆధునీకరించిన గొప్ప పాలకుడు చంద్రబాబు నాయుడు అని పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. నీటి విడుదల కార్యక్రమానికి భారీ ఎత్తున కూటమి నాయకులు భోరెడ్డి రమణారెడ్డి, దాసరి బాబు, ధనపాల జగన్, భీమయ్య, అన్నారం సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పేదలపై టీడీపీ నాయకుల దౌర్జన్యం

: తమ భూమి గుడిసెలు వేశారని అనుచర వర్గంతో దాడి : ప్రేక్షకపాత్ర పోషిస్తున్న రెవెన్యూ అధికారులు : చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు

బద్వేలు, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండలంలోని సి. కొత్తపల్లె పరిధిలోని రూపరాంపేట శివాలయం డంపింగ్‌యార్డు సమీపంలో వామపక్షాల ఆధ్వర్యంలో గత కొద్దిరోజుల క్రితం పేదలు గుడిసెలు వేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ భూమిలో కాకుండా టీడీపీ నాయకునికి చెందిన భూమిలో పేదలు గుడిసెలు వేశారని టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి తన అనుచర వర్గంతో వెళ్లాడు. తమ భూమిలో వేసిన గుడిసెలను చూసి ఆవేదనకు గురై మహిళలతో వాగ్వివాదానికి దిగారు. ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుని దాడిచేసేంత గొడవకు దారితీసింది. మహిళలపై టీడీపీ నాయకులు రామచంద్రారెడి దాడిచేశారని వామపక్ష నాయకులు నిరసన తెలిపారు. దాడికి గురైన మహిళలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. తమ భూమిలో గుడిసెలు వేసి ఉంటే మాట్లాడాలి గాని, దౌర్జన్యం చేయడం ఏమిటని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేశామని పేదలు అంటున్నారు. అంతేకాకుండా ఆ భూమి ప్రభుత్వ భూమి అని ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్‌లో అధికారుల సహకారంతో ఎక్కించుకుని భూమి నాది అనడం ఏమిటని పేదలు అడ్డంతిరిగారు. గత కొద్ది రోజులుగా సి.కొత్తపల్లె పరిధిలో వందల గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వ భూమా, ప్రైవేటు భూమా అనేదానిపై పరిశీలన చేయాల్సిన రెవెన్యూ అధికారుల ఏమాత్రం పట్టించుకోకుండా కొట్టుకుని , గొడవలు పడని మాకేంటి అన్నవిధంగా చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇంత పెద్ద ఎత్తున పేదలు పోరాటం చేస్తుంటే ఎందుకు చేస్తున్నారని పేదలకు ప్రభుత్వ ఇండ్లు నిర్మిస్తుంటే ఎందుకు గుడిసెలు వేస్తున్నారని అడిగే నాథుడేలేదు. ఎవరెటు వెళ్లినా మాకు సంబంధం లేదన్నట్లుగా బాధ్యతలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తుంటే ఏ అధికారి చర్యలు తీసుకోవాలో చెప్పాలని ప్రజలు అంటున్నారు. ఇదిలా ఉంటే పోలీసులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇది రెవెన్యూకు సంబంధించిన విషయమని ఘర్షణ జరిగినపుడు మాత్రమే మా పరిధిలోనికి వస్తుందని చెబుతున్నారు తప్ప సమన్వయంతో రెవెన్యూ, పోలీసు అధికారులు సమస్యను పరిష్కరించిన దాఖలాలు కనపడలేదు. ప్రేక్షకపాత్ర వహించడం వలన గత కొద్దిరోజుల క్రితం సిద్దమ్మ పేరంటాల వద్ద స్థానికులు, స్థానికేతరుల మధ్య పెద్ద ఎత్తున గొడవ జరిగి తలకాయలు పగులకొట్టుకునేంత పరిస్థితి ఏర్పడడంతో పోలీసులు అపుడు రంగప్రవేశం చేశారు. అలాంటి సంఘటనే ఈరోజు మరళా పునరావృతమైంది. ఇలాంటి సంఘటనలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు అంటున్నారు.



## ఏఆర్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

- గార్డు రూముల్లో ప్రత్యేక చర్యలు
- సిబ్బంది కుటుంబ సభ్యుల్లోని మహిళలకు ప్రత్యేక వైద్యసేవలు
- సమస్యలుంటే తన దృష్టికి తీసుకురండి.. పరిశీలించి పరిష్కరిస్తాం
- ఏఆర్ సిబ్బంది దర్బార్ పరేడ్‌లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు




కడప క్రైం, ఆగస్టు 2, ప్రభాతవార్త:

జిల్లాలోని ఏఆర్ సిబ్బంది సంక్షేమంపై జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఏఆర్ సిబ్బందికి దర్బార్ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ సిబ్బంది సంక్షేమానికి తక్షణమే పలు చర్యలు తీసుకోవాలని ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావును ఆదేశించారు. ఏఆర్ సిబ్బంది పిల్లలకు భవిష్యత్తుకు దోహదపడేలా ఉన్నత విద్యావకాశాలపై విద్యా రంగంలో నిపుణులతో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పరిశీలించి పరిష్కరిస్తానన్నారు. నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది విరామ సమయాన్ని సద్వినియోగం చేసఉకోవాలని కుటుంబ సభ్యులతో గడపాలన్నారు. యోగా, ధ్యానం, వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మరింత ఉత్సాహంతో విధులు నిర్వర్తించాలన్నారు. సిబ్బంది కుటుంబ సభ్యులకు, మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, ఏఆర్‌డీఎస్పీ మురళీధర్, ఏవో జ్యోతి, ఆర్ఐలు ఆనంద్, శ్రీశైలరెడ్డి, వీరేష్, టైటన్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, ఆర్ఎస్సైలు, డీపీవో సిబ్బంది, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూలీల పాలిట కాలయముడైన లారీ డ్రైవరు

- ఆటోను ఢీకొన్న లారీ - ఇద్దరు మృతి.. పది మందికిపైగా గాయాలు





పులివెందుల, ఆగస్టు 2, ప్రభాతవార్త ః

దినసరి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కూలీల పాలిట లారీడ్రైవరు కాలయముడయ్యాడు. లారీ డ్రైవరు నిర్లక్ష్యంతో బుక్కే నాగమ్మ (53), కొమెర కదిరమ్మ (32) అనే మహిళా కూలీలు ప్రాణాలను బలిగొన్న సంఘటన పులివెందుల-కదిరి రోడ్డు నందు జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కదిరి తాలూకా బట్రేపల్లె నుండి ఆటోలో లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకోవడానికి దాదాపు 15మంది వెళ్తుండగా పులివెందుల సమీపంలోని డంప్‌యార్డు వద్దకు వచ్చే సమయానికి వెనుక నుండి వేగంగా వస్తున్న లారీ ఆటోను ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే బుక్కే నాగమ్మ మృతిచెందగా.. మిగిలిన వారికి తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా గాయాలైన వారిని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో వారిని వైద్యుల సూచనలతో కడప రిమ్స్‌కు తరలించారు. కడప రిమ్స్ నందు చికిత్స పొందుతూ కొమెర కదిరమ్మ మృతిచెందగా మిగిలిన వారికి చికిత్స అందిస్తున్నారు. రమణమ్మ, వెంకట లక్ష్మి, బాలమ్మ, అనూష, నాగమునెమ్మలతో సహా మరో ఎనిమిది మంది క్షతగాత్రులయ్యారు. ప్రమాద సంఘటన గురించి పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకుని ప్రమాద సంఘటన గురించి ఆరా తీశారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవరు లారీతో సహా పరారయ్యారని, ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఒనిపెంట రేంజ్ పరిధిలో

## 63 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



మైదుకూరు రూరల్, ఆగష్టు 2, ప్రభాతవార్త:

ఒనిపెంట రేంజ్ పరిధిలోని రిజర్వు అడవిలోనికి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవవేశించారని సమాచారం రావడంతో జిల్లా అటవీశాఖ అధికారి కడప పి.వి సందీప్ రెడ్డి,సబ్ డివిజనల్ అటవీ అధికారి ఎన్.వి దివాకర్, ఆదేశాలతో ఒనిపెంట అటవీ క్షేత్రాధికారి జె.ప్రణీత్రావు ఉత్తర్వుల మేరకు ఒనిపెంట రేంజ్ సిబ్బంది అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది దుండగులు ఎర్రచందనం చెట్లను నరుకుతూ, ఎర్రచందనం చెట్లను చెక్కుడు చేసి దుంగలుగా మారుస్తూ కనిపించారు.వారిని వెంబడించగా ముగ్గురు వ్యక్తులు అటవీ సిబ్బందికి దొరికారు.మిగితావారు పారిపోయినట్లు తెలియజేశారు.ఆ ప్రదేశంలో 63 ఎర్రచందనపు దుంగలను స్వాధీనం చేసుకున్నామని రేంజర్ తెలియజేశారు.మిగితా పారిపోయిన వ్యక్తులను అరెస్టు చేయడానికి విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నామని ఎప్పుడైనా వారిని పట్టుకోవచ్చుని తెలియజేస్తూ చుట్టుపక్కల ఏరియాలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని అక్కడి ప్రజలకు రేంజర్ తెలిపారు.ఈ ఆపరేషన్లో డిఆర్ఓ అన్వర్ హుస్సేన్,బీట్ అధికారులు, ఈశ్వరమ్మ, సురేంద్ర, గంగాధర్ మరియు ప్రొడక్షన్ వాచర్లు పాల్గొన్నట్లు తెలియజేశారు.

## ఫైనాన్సియర్ వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య

- రూ.1.60 లక్షలకు గాను రూ.6.80 లక్షలు కట్టించుకుని వేధింపులు
- జులై 31న ఏడురోడ్ల కూడలి వద్ద చొక్కా పట్టుకొని బాధితుడిపై వడ్డీ వ్యాపారి దాడి
- అవమాన భారం తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారని బాధితుల ఆవేదన
- బాధితులకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తాం
- ఉప్పరపల్లి ఎంపీటీసీ నిరంజన్‌రెడ్డి బంధువుల ఆవేదన

కడప క్రైం, ఆగస్టు 2, ప్రభాతవార్త:



అధిక వడ్డీలతో డబ్బులను వసూలు చేయడమే కాకుండా అతన్ని నడిరోడ్డులో తీవ్రంగా చొక్కా పట్టుకొని అవమానించిన వడ్డీ వ్యాపారి వేధింపులకు తట్టుకోలేక బాధితుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జిల్లాలోని చెన్నూరు మండలం ఉప్పరపల్లె లో ఈనెల 1వన చోటు చేసుకుంది. మృతుని భార్య, బంధువుల ఫిర్యాదు మేరకు చెన్నూరు పోలీసులు వడ్డీ వ్యాపారిపై కేసు నమోదు చేసి మండలం ఉప్పరపల్లెకు చెందిన గాజుపల్లి శివనాథరెడ్డి(42) తన భార్య గంగాదేవి, కుమార్తె పూజిత(13), కుమారుడు కౌశిక్‌రెడ్డి(11)లతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. శివనాథ్‌రెడ్డి గత పదేళ్లుగా కడప ఏడురోడ్ల కూడలిలోని వీఆర్‌సీఆర్ బస్ ట్రావెల్స్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను కడప నబీకోటలో నివాసం ఉంటున్న కొప్పర్తి మోహన్‌రెడ్డి వద్ద ఏడాదిన్నర క్రితం తన అవసరాలకు గాను రూ.1.60లక్షలు వడ్డీకి తీసుకున్నాడు. ఈ బాకీకి గాను ప్రతి రోజు ఫోన్‌పేల ద్వారా మాత్రమే కేవలం రూ.6.80లక్షలను వసూలు చేశాడు. ఇంకా తనకు డబ్బులు బాకీ ఉన్నాడనీ జులై 31వ తేదీన సాయంత్రం సమయంలో ఏడురోడ్ల కూడలి సమీపంలో ఉన్న వీఆర్‌సీఆర్ ట్రావెల్స్ కార్యాలయం వద్దకు వెళ్లి శివనాథరెడ్డిని పిలిచి చొక్కా పట్టుకొని అతన్ని దుర్భాషలాడుతూ దాడి చేశాడు. ఈ క్రమంలోనే అవమానం భరించలేక ఈనెల 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం సమయంలో ఎవరూ ఇంటిలో లేని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పిల్లలు పాఠశాల నుంచి గురువారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంటి లోపల గడియ పెట్టి ఉండడంతో పిలిచారు. అయినా పలకకపోవడంతో గడియ తలుపు పగలగొట్టి చూడగా శివనాథ్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలుసుకొని భార్యను పిలిపిచారు. భార్య పిల్లలు తీవ్రంగా విలపించారు. వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని భార్య వాపోయింది. ఉప్పరపల్లి ఎంపీటీసీ నిరంజన్‌రెడ్డి ఫైనాన్సియర్ కొప్పర్తి మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకొని మృతుని భార్య పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నలుగురు వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో చేరిక

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే కౌన్సిలర్ల నిర్ణయం హర్షనీయం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కొనిఆడారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఆయన సమక్షంలో వైసిపి నుండి 8వ వార్డు కౌన్సిలర్ రాగుల శాంతి, 24వ వార్డు కౌన్సిలర్ షేక్ కమాల్ బాషా, 29వ వార్డు కౌన్సిలర్ మోతుకూరి జయలక్ష్మి, 40వ వార్డు కౌన్సిలర్ రావులకొల్లు అరుణ తెలుగుదేశం పార్టీలో చేరారు. మున్సిపల్ కౌన్సిలర్లను అందరిని తెలుగుదేశం పార్టీకండువా వేసిన ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని ప్రజలు విశ్వసించే కూటమికి 164సీట్లతో అధికారం అందించారని గుర్తు చేశారు. అందరి సహకారంతో ప్రొద్దుటూరు అభివృద్ధికి కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్‌నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, తేదేపా పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి కళ్యాణం



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:

పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా ఉదయం రుద్రహోమం, సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, ఆరుద్ర నక్షత్రం రోజున మృత్యుంజయ హోమం మరియు అషాడ మాస చివరి శుక్రవారం ఒకేసారి రావడంతో ప్రాత:కాలం నుండే స్వామి వారికి రుద్రాబిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, అమ్మవారికి విశేష అలంకారము, గోపూజ, గణపతి, నవగ్రహ, మృత్యుంజయ, రుద్ర మహాహోమములు నిర్వహించారు. సాయంత్రం లోక కళ్యాణార్థం గంగా గౌరి సమేత ఆగస్త్యేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అండ్ సహాయ కమీషనర్ శంకర బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చియ్యవరంలో తల్లిపాల వారోత్సవాలు

**రైల్వేకోడూరు,ఆగష్టు 2,ప్రభాతవార్త:**



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల లో భాగంగా చియ్యవరం సెక్టార్లు తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత ను గురించి,బిడ్డను ప్రసవించిన సందర్భం లో పాటించవలసిన ప్రాముఖ్యతను గురించి బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు.ముఖ్యంగా ఈ కార్యక్రమం లో ఈ నెల ఒకటి నుండి 7వ తేదీ వరకు ఆయా అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తు న్నారని వాటిని పూర్తిస్థాయిలో బాలింతలు గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సెక్టారు సూపర్వైజర్లు యశోద,అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.అంగన్వాడి కార్యకర్తలు పద్మావతి,ఎం మాధవి,కే మల్లేశ్వరి,శ్యామల,ధనలక్ష్మి,సుమతి తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల దశాబ్దాల కల నెరవేరడం హర్షణీయం

**పులివెందుల, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



దశాబ్దాల కాలం నుండి అణగారిన వర్గాలు చేస్తున్న న్యాయ పోరాటానికి నేడు ఫలితం దక్కడం హర్షణీయమని బీజేపీ ఎస్సీ మోర్చ కడప జిల్లా అధ్యక్షుడు కోడుమూర్తి శ్రీరాములు, భాజపా జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని పాత బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో అలుపెరగని పోరాటం చేసిన యోధుడు మందాకృష్ణమాదిగ అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం అతని కష్టానికి దక్కిన ఫలితం అన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన మాటను మోడీ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. అందుకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించినట్లు బీజేపీ ఎస్సీ మోర్చ కడప జిల్లా అధ్యక్షుడు కోడుమూర్తి శ్రీరాములు అన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అధ్యక్షతన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఎ, బి, సి, డిపై చారిత్రాత్మక తీర్పు వెలువరించారన్నారు. ఈ తీర్పు భారతదేశ అత్యున్నత న్యాయ వ్యవస్థలకు ఎంతో గౌరవాన్ని పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపకం విజయవంతం

**రైల్వేకోడూరు,ఆగష్టు 2,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా 1వ తేదీన ఒకేసారి పెన్షన్లన్నిటిని పం పిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయంతో ముందుకు సాగుతుందని రైల్వేకోడూరు టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చి న హామీలల్లో ఒక్కొక్కటి అంచెలం చెలుగా ఏర్పాటు చేయడంలో ఆయన శైలిని విజయవంతంగా పనిచేస్తున్నారని అన్నారు.అమరావతి నిర్మాణం పోలవరం ప్రాజెక్టు,ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ఆయన శ్రమనే దైవంగా భావించి రాష్ట్ర ప్రజలకు వినూత్న సేవలను వినియోగిస్తున్నారని ఆయన అన్నారు.బడుగు బలహీన వర్గాలు దళిత ప్రజలకు ఆయన చేయాలనే ఉద్దేశంతో చక్కటి పరిపాలనను రాష్ట్ర ప్రజలకు రానున్న రోజుల్లో ముందుకు నడిపించేందుకు సర్వ విధాల ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం ఉన్న సంపాదనను సృష్టించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని రానున్న రోజుల్లో ముందుకు తీసుకెళ్లాలని కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని అన్నారు.చెప్పిన హామీలను అంచలంచలుగా ఏర్పాటు చేయడంలో చంద్రబాబు నాయుడికి మించిన నాయకులు ఎవరూ లేరని అన్నారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో లా అండ్ ఆర్డర్ పూర్తిస్థాయిలో పెట్టి అవినీతిపరుల చరిత్రను బయటకు తీసి తప్పులు చేసిన వారికి శిక్షణ తప్పవని రుజువు చేయడంలో చంద్రబాబు నాయుడుకే సాటి అని రూపానందరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో ఐదు మండాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధికి బాటలు వేసే రోజులు ముందు ఉన్నాయని వైసీపీ ప్రభుత్వంలో ఉత్తిత్తి జీవోలు చూపించి ప్రజలను దగా చేయడంలో వారికి మించినవారు లేరని అయితే తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తారని ఆయన నిరూపిస్తున్నారని రూపానంద రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆరవ శ్రీధర్,రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి,మంగంపేట అధినేత తల్లెం రమణారెడ్డి ఎన్ఎస్ఆర్,తిరుపతి శేఖర్,సుబ్బరామిరెడ్డి,సాలువ రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లెలో అక్రమ ఇసుకను సీజ్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

**పులివెందుల, ఆగస్టు 2, ప్రభాతవార్త :**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక నిల్వలు ఉన్నాయన్న సమాచారంతో అమరావతి నుండి వచ్చిన ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు జిల్లా అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి అక్కడ ఉన్న అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి వాటిని సీజ్ చేసి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి నివేదికను జిల్లా కలెక్టరుకు అందించారు. ఆ ఇసుకను అక్రమ మార్గాలకు తరలించకుండా రెవెన్యూ సిబ్బందిని కాపలాగా ఉంచారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఇసుకను తరలించనున్నట్లు ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల రెవెన్యూ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## డీఎన్‌సీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గంజాయి విక్రయాలపై దాడులు

**– చిన్నచౌకు ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి**

**కడప క్రైం, ఆగస్టు 2, ప్రభాతవార్త:**



కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పర్య వేక్షణలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ ఆధ్వ ర్యంలో గంజాయి విక్రయాలపై విస్తృతంగా దాడు లు నిర్వహిస్తున్నామని చిన్నచౌకు ఇన్‌స్పెక్టర్ నర సింహారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో చిన్నచౌకు పీఎస్ పరిధిలో 2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేయడం జరిగిందన్నా రు. ఇన్‌ఛార్జి డీఎస్పీ సుధాకర్ సూచనలతో శుక్రవారం తమ సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా చిన్నచౌకు పాత బైపాస్ రోడ్డు సర్కిల్ వద్ద గంజాయి విక్రయిస్తున్న సారక నరసింహులు గంజాయి కలిగి ఉండడంతో అతన్ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇతని వద్ద నుంచి గంజాయితో పాటు హోండా స్కూటీ, ఒక వివో ఫోను, రూ.500 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం

**ముద్దనూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:**

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రింకోర్టు నందు, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చరిత్రాత్మకమైన తీర్పును ఇవ్వడం పట్ల శుక్రవారం నాడు ముద్దనూ రు పాత బస్టాండ్‌లోని పూలంగళ్ల వద్ద ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకుడు సాల్మన్ మా దిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయ కుడు నడిపెన్న మాదిగ ఆధ్వర్యంలో అం బేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నా రు. ఎస్సీల్లో ఉండబడిన 59 కులాలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని,30సంవత్సరాల క్రితం ఎస్సీలకు సమాన హక్కులు వాటా పంపిణీ జరగాలని ఏర్పడిన(ఎమ్మార్పీఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సుదీర్ఘంగా న్యాయ పోరాటం చేయడం జరిగింది. అయితే 2024 ఫిబ్రవరి 6,7,8 తేదీల్లో సుప్రింకోర్టు లో వాదనలు జరిగి, తీర్పుని రిజర్వ్ చేయడం జరిగింది. నేడే ఆ తీర్పుని సుప్రింకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ వై.చంద్రచూడ్ ఎస్సీల్లో అసమానలతు తొలగడానికి రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయ దం న్యాయబద్ధమైనదని తీర్పునివ్వడం జరిగింది.కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకుడు మద్దికెరి గంగులయ్య మాదిగ, దర్శనం బాబు, రిటైర్డ్ టీచర్ నర్సింహులు, కార్యకర్తలు హరికృష్ణ, రాఘవ, విజయ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలూమాదిగ జాతి బిడ్డలందరూ పాల్గొన్నారు.

## ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూ హెల్త్ సబ్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం

**పెండ్లిమర్రి, ఆగస్టు 2, ప్రభాతవార్త:**



మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యూపైన హెల్త్ సబ్ కమిటీ సభ్యులకు మరియు వీవోఏలకు 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ నాయక్ హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పోషణ మరియు పరిశుభ్రతపై ఎస్‌హెచ్‌డీ సభ్యులకు మీరు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని అందరికీ అవగాహన కల్పించాలని ప్రస్తుతం వస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. రీసోర్స్ పర్సన్‌లు డీపీఎంయూ నుంచి మాధవి, ఏపీఎంలు గంగాధర్, వెంకటేశ్వరరావు, పూర్ణిమ, మండల స్టాఫ్ మరియు మండల సమాఖ్య లీడర్లు పాల్గొన్నారు.

## పట్టుదలతో దేన్నైనా సాధించగలమన్న నమ్మకం పెంపొందించుకోవాలి

**వేంపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



పట్టుదల, విశ్వాసంతో దేన్నైనా సాధిం చగలమన్న నమ్మకాన్ని విద్యార్థులు పెం పొందించుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలోని నారాయణ విద్యా సంస్థలో కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తులసిరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ మానవ జీవితం లో స్వర్ణయుగం లాంటిదని, అన్ని సంపదలలోకెల్లా విద్య సంపద ప్రధానమైందన్నారు. అందుకు ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే మంచి విజయాన్ని సొంతం చేసుకోగలరని తెలిపారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో దేన్నైనా సాధించవచ్చని తెలిపారు. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అని మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం ఇచ్చిన సందేశాన్ని అమలు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, కాంగ్రెస్ నాయకులు అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, రాజా, వినయ్ పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్యకు ఘన నివాళి

**– ఆర్.కె.వ్యాలీ డైరెక్టరు కుమారస్వామి గుప్తా**

**వేంపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ ప్రాంగణంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి డైరెక్టరు కుమారస్వామి గుప్తా, సిబ్బంది పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగువాడు కావడం గర్వకారణం అన్నారు. దేశభక్తి, పత్తిలో మేలైన వంగడాల సృష్టి, వజ్రాల తవ్వకాలు, వాటి నాణ్యతపై వివిధ పరిశోధనలు చేశారన్నారు. ప్రతి విద్యార్థి జాతిపట్ల, దేశం పట్ల గౌరవం పెంపొందించుకోవాలని, మంచి ఆశయాన్ని ఏర్పరచుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, ఆర్థిక అధికారిణి కోటేశ్వరి, అకాడమిక్ డీన్ రత్నకుమారి, సీఈవో రమేష్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటరు మధుసూధన్, పీఆర్వో తిరుపతిరెడ్డి, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

**తొండూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని తొండూరు అంగన్వాడీ సూపర్‌వైజరు రమ ణమ్మ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లా డుతూ తల్లిపాల వలన కలిగే ప్రయోజనా ల గురించి తెలిపేందుకు ప్రతి ఏటా తల్లి పాల వారోత్సవాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలను అందించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ నందీశ్వరరెడ్డి, ఏఎన్ఎం లక్ష్మిదేవి, అంగన్వాడీ టీచర్లు ఉష, మల్లిక, ఆయా రామాంజనమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

– వేంపల్లెలో : వేంపల్లె మండలంలోని అలిరెడ్డిపల్లె అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు బి.నాగరత్న, ఏఎన్ఎం విజయలక్ష్మి, డీఎంఎల్‌టి మమత పాల్గొన్నారు.

## నాటకరంగ పురోభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు బల్లారి రాఘవ

**పులివెందుల రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



నాటక రంగ పురోభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు బల్లారి రాఘవ అని అసోసియేట్ డీన్ ఎం.ఎస్.బేగ్ అన్నారు. పులివెందులలోని ఆహార శాస్త్ర, సాంకేతిక కళాశాలలో శుక్రవారం బల్లారి రాఘవ జ యంతి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా బల్లారి రాఘవ చిత్ర పటానికి అసోసియేట్ డీన్, సిబ్బంది, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాఘవ అందించిన సేవలకు గుర్తుగా ఆయన పేరుతో స్టాంపును కూడా విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీఎన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్, స్టూడెంట్స్ యాక్టివిటీ అధికారి నివేదిత, అధ్యాపకులు అరుణ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తిరెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకీర్‌బాషా, కె.సుబ్బారెడ్డి, ఎన్.వి.సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎస్పీని కలిసిన తెదేపా యువనాయకుడు

**పులివెందుల, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



పులివెందుల డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మురళీనాయ క్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి తనయుడు, తెదేపా యువ నాయకుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీని శాలు వాతో సత్కరించారు. పులివెందుల ప్రాంతంలోని రాజకీయ పరిస్థితులను డీఎస్పీకి సాయిశ్రీనివాసరెడ్డి తెలిపారు.

## తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం

**లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 2 ,ప్రభాతవార్త:**



తల్లి పాలు శిశువుకు అమృత తుల్యం తో సమానమని అంగన్వాడి టీచర్ రేష్మ భాను పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేర కు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆగష్టు 1 నుంచి 7వ తారీకు వరకు తల్లిపాల వారోత్సవా లు నిర్వహిస్తునార్నని ఆమె తెలిపారు.ఈ సందర్బంగా లక్కిరెడ్డిపల్లె మండల సిడిపి ఓ పద్మావతి ఆదేశాల మేరకు పెట్రోల్ బంక్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేష్మ భాను మాట్లాడుతూ సహజాత శిశువులకు తల్లిపాలు శ్రేష్టమని,ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని తెలిపారు.బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించడం కీలకమని పేర్కొన్నారు.ఈ పాలు బిడ్డకు దివ్య ఔషదం లాంటిదని లేకుంటే అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుందని తెలిపారు.ఈ నెల 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను గర్భణీ స్త్రీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సైపర్వైజర్ దాధ్,భి,గర్భిణీ స్త్రీలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ్రత కల్పించాలి

**ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మలదిన్నే సుధాకర్ మాదిగ డిమాండ్**

**ప్రొద్దుటూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రాలకు హక్కును కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టబధ్రత కల్పించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మలదిన్నె సుధాకర్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రింకోర్టు తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం స్థానిక పాతబస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని 30సంవత్సరాల మాదిగలు మాదిగ ఉపకులాల పోరాటం నేటి సుప్రింకోర్టు తీర్పుతో ఒక అడుగు ముందుకు వేయడం సంతోషకరమన్నారు. ఈ పోరాటంలో దేశ నలుమూలల నుండి ప్రతి కులము, మతము, వర్గ బేధాలు లేకుండా మద్దతు పలికిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ఉమ్మడి తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు,రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేపట్టేందుకు సిధంగా ఉన్నారని కానీ తిరిగి కొత్త ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు ఆ ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ రద్దు చేసే ప్రమాదం లేకపోలేదని అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఉషామెహ్రా నివేదిక ఆధారంతో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశఫెట్టి ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు చట్టభధ్రత కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ స్వామి, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వరి, మహిళా రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు క్రేన్ కింద పడి వ్యక్తి మృతి

**యర్రగుంట్ల, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



ఆర్‌టిపిపి నందు కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్న ముద్దనూరు గ్రామానికి చెంది న 49సంవత్సరాల అక్బర్ బాషా అనే వ్యక్తి యాష్ ప్లాంట్ స్టేజి నెంబర్ ఫోర్‌లో శుక్రవారం నాడు పనిచేస్తుండగా అదే టైం లో భారీ క్రేన్ లోడింగ్ చేసి రివర్స్ వస్తుం డగా డ్రైవర్ అజాగ్రత్తగా హారన్ కొట్టకుం డా తరలించడం వలన వెనుక భాగం టైర్లు ఎక్కడం వలన ముక్కుల్లో, నోట్లో, చెవిలో రక్తం రావడంతో అక్కడ ఉన్న స్థానిక ఉద్యోగస్తులంతా కలిసి దగ్గరలో ఉన్న ప్రాజెక్టు ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కొండాపురం సీఐ వేణుగోపాల్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రేపు దువ్వూరులో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

**రాజంపేట అర్బన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**

వైఎస్ఆర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా స్థాయి సబ్ జూనియర్స్, జూనియర్స్ ఎంపికలు ఆదివారం ఉదయం 9గంటలకు దువ్వూరు మండల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో దువ్వూరు గ్రామంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన క్రిస్టియన్ కాలనీ గ్రౌండ్‌లో ఎంపికలు జరుగుతాయని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.కృష్ణమూర్తి, జి,వెంకటరమణ తెలియజేశారు. ఈ ఎంపికలకు రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు మధుసూధన రావు రానున్నట్లు తెలిపారు. సబ్ జూనియర్స్ ఎంపికలకు సంబంధించి 02.01.2009 తరువాత పుట్టిన వాళ్లు, జూనియర్స్‌కు సంబంధించి 02.01.2005 తరువాత పుట్టిన వాళ్లు అర్హులు అని తెలిపారు. సబ్ జూనియర్స్‌కి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు, క్రీడాకారిణులు అందరూ సెప్టెంబర్ 13, 14, 15వ తేదీలలో తూర్పు గోదావరి జిల్లా అన్నవరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. అలాగే జూనియర్స్‌కు సంబంధించి అక్టోబర్‌లో విశాఖపటనంలో జరుగుతాయి అని తెలియజేశారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు, క్రీడాకారిణులు అందరూ తప్పనిసరిగా మీ పుట్టిన తేది కలిగిన ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, డ్రెస్ కోడ్, షూస్ వేసుకొని రావాలన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ

**రాజంపేట అర్బన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను శుక్రవారం ప్రిన్సిపల్ రమణరాజు పంపిణీ చేశారు. 391 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 738 పుస్తకాలు, 225మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 582 పాఠ్యపుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. మొత్తం 616 మందికి 6768 పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యా బోధనకు అనుగుణంగా ఉపాధ్యాయులు సర్దుబాటు చేయాలి

**రాజంపేట అర్బన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



విద్యా బోధనకు విద్యార్థులకు సమస్య లేకుండా ఉపాధ్యాయులు సర్దుబాటు చే యాలని పిఆర్‌టియూ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎంఒఈ చక్రధర్ రాజును పిఆర్‌టియూ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో రెండో ఉపాధ్యాయుడిని కూడ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటుచే యాలని కోరారు. ప్రాథమికోన్నత పాఠశాల ల్లో ఆరు, ఏడు తరగలు విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు సర్దుబాటు చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో కనీస విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధానోపాధ్యాయాన్ని, స్కూల్ అసిస్టెంట్, పీఈటీ లేదా ఫిజికల్ డైరెక్టర్‌ను నియమించాలని కోరారు.కార్యక్రమంలో పిఆర్‌టియూ రాజంపేట మండల శాఖ అధ్యక్షుడు ఎస్.జమాల్ బాషా, ప్రధాన కార్యదర్శి ఆర్.హరి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

**దువ్వూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



దువ్వూరు మండల తహసీల్దార్‌గా శుక్రవారం జీవి మధురవా ణి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉమారాణి ఎన్నికల విధులను ముగించుకొని సొంత జిల్లా నంద్యాలకు వెళ్లినందున ఆమె స్థానంలో నూతన తహసీల్దార్‌గా మధురవాణిని నియమించారు. గతంలో బి.కోడూరు మండల తహసల్దార్‌గా పనిచేస్తూ ఎన్నికల నిమిత్తం ఇతర జిల్లాకు వెల్లారు. అక్కడ నుండి దువ్వూరు మండల తహసీల్దార్ జిల్లా క లెక్టర్ నియమించారు. ఈ సంధర్భంగా తహసీల్దార్ మాట్లాడు తూ రైతులకు, విధ్యార్థులకు, ప్రజలకు రెవెన్యూ శాఖ తరపున అందించవలసిన సేవలను సత్వరం అందిస్తామని తెలిపారు.

## తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యం

**దువ్వూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



తల్లి పాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు డాక్టర్ సురేష్, డాక్టర్ హేమతల, డాక్టర్ రోషినిలు దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ర్యాలీ నిర్వహించారు. తల్లి పాలు బిడ్డకు ఆరో గ్యం అని, పుట్టిన శిశువుకు ఆరు నెలల వరకు తల్లిపాలు సంజీవినితో సమానం అని, నిమినియా వ్యాధుల నుండి కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు రాజగోపాల్, సువర్ణ, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు తహసీల్దార్‌గా గంగయ్య బాధ్యతలు

**ప్రొద్దుటూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు తహసీల్దార్‌గా వండాడి గంగయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటివల సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జిల్లాలోని తహసీల్దార్లు ఇతర జిల్లాలకు బదిలీలు అయిన సంగతి తెలిసిందే. ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తాసిల్దారుల బదిలీలలో భాగంగా ప్రొద్దుటూరు మండలానికి గంగయ్యను బదిలీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గంగయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని రెవెన్యూ విభాగంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేస్తానని హామి ఇచ్చారు.

## పిల్లలకు ఠాణాపై అవగాహన

**చిట్వేలి, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

ప్రకృతి సందర్శనలో భాగంగా పాఠశాల పిల్లలకు ఠాణా గురించి అవగాహన కల్పించినట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రాజేశ్వరి తెలిపారు. శుక్రవారం చిట్వేలి-1 అంగన్‌వాడీ పిల్లలకు బ్రిటీష్ కాలంలో నిర్మితమై చరిత్ర కలిగిన పోలీసు స్టేషన్ గదులను, చరసాలను, బావిని, వినాయకుని గుడిని గురించి వివరించి అవగాహన కల్పించామన్నారు. తద్వారా పిల్లల్లో భయం వీడి, అవగాహనతో పాటు గొప్ప లక్ష్యాన్ని చేరాలన్న పునాది ఏర్పడుతుందని సీడీపీవో అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-1 సూపర్‌వైజర్ వసుంధరమ్మ, బాధ్య అంగన్‌వాడీ వర్కర్ సుధారాణి, హెల్పర్ లక్ష్మీ, చిన్నారులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**చిట్వేలి, ఆగస్టు 2, ప్రభాతవార్త:**



బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలన్న ప్రభుత్వ ఆకాంక్షను తూచా తప్పక మండల వ్యాప్తంగా అమలు చేస్తున్నామని విద్యాశాఖాధికారి కోదండ నాయుడు, ఈశ్వరయ్యలు అన్నారు. శుక్రవారం రాజుకుంట గ్రామం ఎస్టీ కాలనీలో సీఆర్పీ చంద్రశేఖర్‌తో కలిసి బడిఈడు పిల్లలను గుర్తించి మండల ప్రభఉత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలో ఇద్దరిని, 8వ తరగతిలో మరో ఇద్దరిని చేర్చామని వారు తెలిపారు. తల్లిదండ్రులకు చదువు వల్ల కలిగే ప్రయోజనాలను, పిల్లల భవిష్యత్తును వివరించి వారిని ఒప్పించి బడిలో చేరుస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, బ్యాగు, షూస్ అందించామన్నారు. తదుపరి బాలుర వసతి గృహాన్ని పర్యవేక్షించి ఆహారం, టాయిలెట్లు తదితర సౌకర్యాలను పిల్లలను అడిగి తెలుసుకున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఏబీఎన్ ప్రసాద్, ఉపాధ్యాయుడు పి.రాజశేఖర్, డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ కాంపిటీషన్‌లో నారాయణ విద్యార్థులు గెలుపు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 2, ప్రభాతవార్త:



కడప నగరంలోని రాజారెడ్డివీధిలోని నారాయణ స్కూల్స్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం చెన్నకేశవ రాజు మాట్లాడుతూ నగర వనంలో విద్యార్థులను స్కూల్ బస్సులో తీసుకెళ్లి అక్కడ ప్రశాంత వాతావరణంలో పర్యావరణ పరిరక్షణ యొక్క మెళకువలను, మరియు ప్రకృతి ప్రసాదించిన మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటో సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపల్, చంద్రశేఖర్, సాఫ్ట్ స్కిల్స్ సంతోష్, సోనియా, ఏవో హేమంత్‌రెడ్డి, ఏడీ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తులసిరెడ్డి శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, ఆగస్టు 2, ప్రభాతవార్త:



మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.నర్రెడ్డి తులసిరెడ్డి 73వ జన్మదినోత్సవం సందర్భంగా వేంపల్లి ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సలావుద్దీన్ కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైమండ్ హయూబ్, షేక్ సర్దార్, గౌస్ పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

రామసముద్రం, ఆగస్టు 2 ప్రభాతవార్త :



మండలంలో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మండలంలోని కమ్మవారిపల్లె పంచాయితీ సచివాలయ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయితీల్లో సిసిరోడ్లు, మురికి కాలువలు, తాగునీరు, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలు ఎక్కడెక్కడ అవసరం ఉందో గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆర్‌నడింపల్లె వద్ద ఉన్న విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో విద్యుత్ అధికలోడుకు సంబంధించి నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభంచారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌గౌడు, నాదేళ్ళ విద్యాసాగర్, సర్పంచ్ ఇంజమ్ వెంకటరమణ, కోవ క్రిష్ణమూర్తి, బిజెపి నేతలు ఇంజమ్ అనంద, సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

## బిసిజి టీకాలపై అవగాహన

మదనపల్లెక్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త :



క్షయవ్యాధి లేని సమాజం కోసం బిసిజి టీకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫి, టిబి పర్యవేక్షకులు ప్రభాకర్ తెలిపారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని దొంతివీధి మక్కా మసీదు వద్ద శుక్రవారం బిజిసి టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమ, గురువారాల్లో పెద్దలకు టిబిజబ్బు రాకుండా బిసిజి టీకాలు ఆరోగ్య కేంద్రాల్లో వేయనున్నట్లు తెలిపారు. అనంతరం నమాజు తరువాత బిసిజి టీకాలను పలువురికి వేశారు. టీకాలు వేసుకొన్న వారితో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిబి పర్యవేక్షకులు ప్రభాకర్, మక్కా మసీదు ముతవల్లి, సెక్రటరీ షఫి పర్యవేక్షకులు, మహిళలు, ఏఎన్ఎం లావణ్య, వనజ, రాధ, ఆశా కార్యకర్త గౌజియా, తాజ్‌లు పాల్గొన్నారు.

## భూ బాధితుల సదస్సును విజయవంతం చేయండి

బి.కొత్తకోట ఆగస్టు 2 ప్రభాతవార్త :



భూ బాధితుల సదస్సును విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్‌కలెక్టరేట్ అగ్ని ప్రమాదంలో భూ బాధితులుగా ఉంటున్న వారు ఈనెల 4న జరిగే సదస్సుకు తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, క్రిష్ణప్పలు కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదంలో రికార్డులు కాలిపోయి నష్టపోయిన భూబాధితులకు న్యాయంచేయాలని, పీలేరు, తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో పెండింగ్‌లోని భూ సమస్యలు పరిష్కరించాలని ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ భూబాధితుల సదస్సును జయప్రదంచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.క్రిష్ణప్ప, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఐ ఎస్.మనోహర్‌రెడ్డిలు తెలిపారు. ప్యారంపల్లిలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులు భూములను దౌర్జన్యంగా లాక్కొని రైతులపై దాడులు చేస్తున్న భూస్వాములపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆదివారం రాజ్‌భవన్‌లో జరిగే భూ బాధితుల సదస్సుకు హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒడల నాయకులు జి.రఘునాథ్, ఎం.అష్రప్‌అల్లి, ఎస్.తంబయ్యశెట్టి, జి.నారాయణ స్వామి, రియాజ్, మోదిన్‌సాబ్, ముడి రామన్న, అనేకమంది రైతులు పాల్గొన్నారు.

## మూగ జీవాలకు టీకాలు తప్పక వేయించండి

తంబళ్లపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాల్లోని మూగ జీవాలకు ముందస్తుగా టీకాలు వేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని పశుసంవర్ధక శాఖ ఏడీ సుమిత్రాదేవి సూచించారు. శుక్రవారం తంబళ్లపల్లె పశువైద్య కేంద్రంలో రెండు మండలాల పశువైద్యులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. రెండు మండలాలలో గొర్రెలకు బొబ్బల వ్యాధి, నీలి నాలుక వ్యాధి నివారణకు సుమారు 68వేల మూగజీవాలకు టీకాలు వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈనెల 20 నుంచి గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఈనెల 21 నుంచి బ్లూ సెల్లార్ టీకాలు వేస్తామన్నారు. పశుగ్రాసం పెద్దమండెం మండలానికి పది టన్నుల మొక్కజొన్నలు, ఐదు టన్నుల మొక్క జొన్నలు, ఐదు టన్నులు జొన్నలు 75 శాతం సబ్సిడీతో పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వంద గోకులాలు మంజూరయ్యాయని నిర్మాణానికి విధి విధానాలు తెలియజేస్తామన్నారు. ఈ సమీక్షలో మండల పశువుల డా.సుజనా శ్రీ పెద్దమండెం డాక్టర్లు ఉస్మాన్, విక్రం సిబ్బంది పాల్గొన్నారు.

## జీతాల కోసం జిడిఎల నిరసన

మదనపల్లెక్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త :



మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న జీడిఏ(జనరల్ డ్యూటీ అటెండర్స్)జీతాలు ఇవ్వాలంటూ శుక్రవారం ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేవారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13నెలలుగా జీతాలు అందడం లేదని వ్యక్తపరుస్తూ ఈ నిరసన చేపట్టారు. సంబంధిత ఉన్నతాధికారులకు చెప్పుకొన్న మాగోడు వినేవారు లేరన్నారు. 18మంది జిడిఏలుగా మెడికల్ కళాశాలలో పనిచేస్తున్నామని మాకు 13నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబం గడవడం భారంగా మారిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులకు పలుసార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని నెలలు గడిచేకొద్ది దుర్భర జీవితాన్ని గడుపుతున్నామన్నారు. మా సమస్యను గుర్తించి జీతాలు అందేలా కృషిచేయాలని అధికారులును కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడిఏలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం

నిమ్మనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



ఎస్‌సి రిజర్వేషన్‌లపై గురువారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎంఆర్‌పిఎస్ నాయకులు మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో హర్షం తెలిపారు. స్థానిక బస్టాండు ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకలు ప్రసంగించారు.

## కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్య

మదనపల్లెక్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త :



కుటుంబసమస్యలతో మహిళ ఆత్మహత్య చేసుకొంది. ఈ సంఘటన గురువారం రాత్రి మదనపల్లె పట్టణంలో జరిగింది. మృతురాలి కుటుబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలావున్నాయి. సత్యసాయి జిల్లా ఎన్‌పికుంట మండలం, వెలిచలమలకుచెందిన రామాంజులురెడ్డి ఉషారాణి(38) దంపతులు 15ఏళ్ళ క్రితం మదనపల్లెకు వలస వచ్చారు. వీరికి కుమార్తె(18), కుమారుడు రూపేష్(13)లు ఉన్నారు. రెడ్డీస్‌కాలనీలో నివాసం ఉంటూ స్థానిక కదిరిరోడ్డులో బట్టల దుకాణం నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా వ్యాపారం సక్రమంగా జరగకపోవడంతో కుటుంబలో సమస్యలు మొదలయ్యాయి. భార్యభర్తల మద్య గొడవలు జరిగేవి. ఈ క్రమంలో భర్త రామాంజులురెడ్డి, కుమారుడు రూపేష్‌లు టీవి చూస్తుండగా తనకు తలనొప్పిగా ఉంది పడుకోవాలని చెప్పి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి తలుపులు వేసుకొంది. ఎంత సేపటికి రాకపోవడంతో డోర్ బలవంతంగా తట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందింది. భర్త పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

## భూ బాధితుల సదస్సును విజయవంతం చేయండి

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



సబ్‌కలెక్టరేట్ అగ్ని ప్రమాదంలో భూ బాధితులుగా ఉంటున్న వారు ఈనెల 4న జరిగే సదస్సుకు తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదంలో రికార్డులు కాలిపోయి నష్టపోయిన భూబాధితులకు న్యాయంచేయాలని, పీలేరు, తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో పెండింగ్‌లోని భూ సమస్యలు పరిష్కరించాలని ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్యారంపల్లిలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులు భూములను దౌర్జన్యంగా లాక్కొని రైతులపై దాడులు చేస్తున్న భూస్వాములపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆదివారం రాజ్‌భవన్‌లో జరిగే భూ బాధితుల సదస్సుకు హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి,రైతులు వెంకటరమణ, విజయ్, భాస్కర్, రమణ, జనార్థన్ పాల్గొన్నారు.

## ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



రైతులు పంటపొలాల్లో ఎరువుల వాడకంపై అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని కోళ్ళబైలు రైతు సేవాకేంద్ర పరిధిలోని మేకలవారిపల్లెలో జిఏపి పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పురుగుల మందులు అధికంగా వాడకం వల్ల కలిగే నష్టాలు, వేరుశెనగలో ఎరువుల యాజమాన్యం, జిప్సం ఆవిశ్యకత వంటి మేలైన సాగుపద్దతుల గురించి అదేవిధంగా లైట్‌ట్రాప్ యొక్క ఉపయోగకరం తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రెడ్డిశేఖర్, వృద్విరాజ్, ఏపి మాస్ సంస్థ వాసుదేవరెడ్డి, అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు బట్టలు పంపిణీ

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు బి. శశాంక్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ చేశారు. శుక్రవారం శశాంక్‌రెడ్డి అభిమాని రాజేంద్ర కుటుంబసభ్యులు బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శశాంక్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రతిఏటా బట్టలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.

## బిడ్డకు తల్లిపాలు ప్రత్యామ్నాయం లేదు

మదనపల్లెక్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త :



తల్లిపాలకు మరో ప్రత్యామ్నాయం లేనే లేదని, బిడ్డకు తల్లిపాలేశ్రీరామరక్ష అని మదనపల్లె సరోజన భోదనాసుపత్రి సూపరింటెండెంట్లు డాక్టర్ ఎంఎస్.రాజు, డాక్టర్ పద్మాంజలిదేవిలు తెలిపారు. శుక్రవారం స్థానిక సర్వజన భోదనాసుపత్రి నందు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుగూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. అంతేకాకుండా బిడ్డ అతిసార, మధుమోహం, స్థూలకాయం వంటి జబ్బులు దరిచేరవన్నారు. ఆరునెలలు తల్లిపాలు తాగిన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలనో చిన్నపిల్లల వైద్యులు సురేష్‌రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఓ సస్పెండ్

నిమ్మనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండలంలోని రాచవేటివారిపల్లెలో పింఛన్లు పంపిణీల్లో స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రెవెన్యూ విఆర్‌ఓ, ఆర్‌ఐలు లేకపోవడంతో ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించి సంబంధిత అధికారులకు విఆర్‌ఓ రామక్రిష్ణను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు సిఫారసు చేశారు.

## మదనపల్లె నూతన డిఎస్‌పిగా కొండయ్యనాయుడు

మదనపల్లెక్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మదనపల్లె నూతన డిఎస్‌పిగా శుక్రవారం దర్బార్ కొండయ్యనాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డిఎస్‌పిగా పనిచేస్తున్న హరిప్రసాద్‌రెడ్డి బదిలీపై విజయవడాలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్ళారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయితీలోని తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన గ్రామదేవత మారెమ్మకు శుక్రవారం వేపాకు పొంగల్ నైవేద్యం సమర్పించి పలు రకాల పుష్పాలతో అలంకరణ, అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన పూజారి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. అమ్మవారి కీర్తనలతనో భక్తులు భజనలు చేశారు. భక్తులకు మంగళహారతులు ఇచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో అక్రమాలపై విచారణ



పీలేరు, ఆగస్టు 02 ప్రభాతవార్తః

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేయకుండా పనిచేసినట్లు చూపించి వేతనం దండుకున్న సూపర్‌వైజర్‌పై జూలై 29న సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ శ్రీధర్ గారు స్పందించి పీలేరు ప్రభుత్వాసుపత్రి నందు జరిగిన సంఘటనపై సూపర్‌వైజర్ అవినీతిపై విచారణ చేయవలసిందిగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డేవిడ్ సుకుమార్ గారిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగస్టు 01న పీలేరు ప్రభుత్వాసుపత్రికి అన్నమయ్య జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ డేవిడ్ సుకుమార్ బందంతో విచారణలో భాగంగా ఆసుపత్రిని సందర్శించి పారిశుద్ధ్య కార్మికులు హాజరు పట్టికను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులకు నర్సింగ్ గ్రేడ్ సిబ్బందిని విడివిడిగా విచారించారు. విచారణలో భాగంగా జి.అనిత, జి.అమరావతి పనిలో భాగస్వామ్యం కాలేదని హాజరు పట్టికలో అవకతవకలు ఉన్నట్లు గరించామని విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌గా రికి సమర్పించి వారి ఆదేశాలను అనుసరించి సూపర్‌వైజర్‌పై చర్యలు ఉంటాయని విచారణ అధికారులు డేవిడ్ సుకుమార్, వెంకటశివలు బాస్ నాయకులకు తెలియజేశారని బాస్ నాయకులు పాలకుంట శ్రీని వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎస్సీ సంఘాల నాయకులు కష్ణయ్య, రవీంద్ర, పారిశుద్ధ్య కార్మికుల సూపర్‌వైజర్ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షనీయం

మైదుకూరు ఆగష్టు 2, ప్రభాతవార్త :



సుప్రీమ్‌కోర్టు దర్మాసనం ఎస్సివర్గీకరణపై గురువారం ఇచ్చిన తీర్పు హర్షనీయమని ఎపి ఎమ్మార్పీఎస్ నాయకులు మిద్దె వెంకటరమణ మాదిగను అన్నారు. ఎస్సి వర్గీకరణ కోసం అమరులైన జాతి బిడ్డలకు అంకితం చేస్తున్నామని మిద్దె వెంకటరమణ మాదిగ తెలిపారు. మైదుకూరు బస్టాండు ఆవరణంలొ గల డాక్టర్ బిఆర్.అంభేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రమణ మాట్లాడుతూ గత 30సంవత్సరముల నుండి మాదిగలకు మద్దతుగా నిలబడి యావత్తు మాదిగ ప్రజానికానికి, రాజకీయ పార్టీలకు, మేధావులకు, ఉద్యమ నాయకులకు, మహిళలకు, విద్యార్థులకు ఎపీ ఎమార్పీఎస్ రాష్ట్ర నాయకులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ తరుపున అందరికి సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలొ రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పేట హరిబాబు, జిల్లా అధ్యక్షులు తప్పేట శివ సంజీవనిల, నల్లల ఓబులేసు, ములపాక నారాయణ, గోపి, నాగేశ్వరరావు, రవి, గురుమూర్తి, బ్రహ్మయ్య పాల్గోన్నారు.

## సబ్సీడిపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ

పెద్దమండ్యం ఆగస్టు 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేష్ ప్రభుత్వం రైతులకు 75 శాతం సబ్సీడితో పశుగ్రాసవిత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు పశువైద్యాధికారి విక్రంరెడ్డి తెలిపారు. మేలు జాతిమొక్కజొన్న, జొన్న విత్తనాలు ఇప్పటికే పశువైద్యశాలల్లో, రైతు సేవా కేంద్రాల్లో మొక్కజొన్న 10టన్నులు, జొన్నలు 5టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చిగడ్డిమేపు పశువులకు ఆరోగ్యంతోపాట మంచి సత్తువ వస్తూ పాలు అధికదిగుబడి ఉంటుదన్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

గాలివీడు, ఆగస్టు (ప్రభాతవార్త):

ఈ నెల 4వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ పద్మావతమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర క్రీడా, రవాణా, యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని తెలిపారు. అంతేగాక వైద్య, ఆరోగ్య, గృహ విద్య, వ్యవసాయం, విద్యుత్, ఉపాధి, ఆర్ అండ్ బీ, అ గ్రికల్చర్ తదితర శాఖల పనితీరు, పురోగతికి సంబంధించిన దస్త్రాలతో ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని ఆయన సూచించారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

కడప లీగల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:

న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం సాగించాలని తద్వారా భద్రత కుటుంబ భద్రత ఉంటుందని అందరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని నిన్న కడప బార్ అసోసియేషన్ సమావేశం మందిరంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జడ్జి బాబాఫకృద్దీన్ సూచించడం జరిగింది. అదే విధంగా కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గల గుర్రప్ప నాయుడు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణాన్ని సాగించడం మూలంగా సురక్షితంగా గమ్యస్థానాలు చేరి ప్రశాంతమైన జీవితం గడపాలని తెలిపారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ముఖ్యమైన తల భాగంలో సంఘటన జరిగితే కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కావడమే కాకుండా తీవ్రమైన మనోవేదనకు గురవుతారని అందువలన ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి వారిని వారి కుటుంబ సభ్యులను సంతోష పెట్టాలని కోరారు. ప్రభుత్వానికి హెల్మెట్ పెట్టుకోవడమే అలవాటు కష్టమైనప్పటికీ రాను రాను అది ఒక అలవాటుగా మారి మంచి సంప్రదాయానికి అలవాటు పడతారని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు పి.చంద్రమోహన్, న్యాయవాదులు వారి గుమస్తాలు కార్యదర్శి నాగభూషణం తదితరులు, లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌ఆర్ఐటీలో మెగా ఓరియంటేషన్ ప్రోగ్రాం

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 2, ప్రభాతవార్త:




సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నూతనంగా ప్రవేశం పొందిన డిప్లొమో ఇంజినీరింగ్ మరియు లేటరల్ ఎంట్రి విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఇన్స్పిరేషనల్ స్పీకర్ నాగప్రసాద్ మాట్లాడుతూ మా కళాశాలలో 860 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశం 2009లో స్వల్ప సంఖ్యలో ప్రారంభమైన కళాశాల 2016 అనంతరం నిరంతర అభివృద్ధి చెందుతూ నేడు 2వేల మంది విద్యార్థులతో కొనసాగుతున్నామన్నారు. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమందని ఈ దశలో మనం తీసుకునే వీర కల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ మరియు బాధ్యతలు అలవరుచుకొని జీవితంలో ముందుకు సాగాలని కోరారు. ముఖ్య అతిథిగా నాగప్రసాద్ మాట్లాడుతూ మన ఏకైక లక్ష్యం గమ్యాన్ని చేరుకోవడం ముఖ్యమని సమయపాలన పాటిస్తూ సమయాన్ని వృథా చేయకుండా పెట్టుబడిగా వినియోగించుకోవాలని జీవితంలో ప్రేరణ అనేది ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. వైస్ ప్రెసిడెంట్ విద్యార్థులకు శుభాకాంక్షల తెలిపారు. అనంతరం ఫ్లాష్ మాబ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే..

కడప వైద్యవిభాగం, ఆగస్టు 2, ప్రభాతవార్త:



ఆలంఖాన్‌పల్లెలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డా.నాగరాజు పాల్గొని ప్రతి శుక్రవారం ప్రజలందరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే ఇంటిలోని కుండలు, బానలు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. మురికి కాలువలలో చెత్త చెదారం చేయవద్దని చెప్పారు. తల్లిపాల వారోత్సవాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలకు తల్లి పాలు తప్పకుండా ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మనోరమ, డా.నిసిత, డా.ఓబేదుల్ల, వెంకటరెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి, నాగలక్ష్మిరెడ్డి, సబ్ యూనిట్ అధికారి ఏఎన్ఎంఎస్, ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నిమిషాంబదేవి అమ్మవారికి విశేష అభిషేకాలు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 2, ప్రభాతవార్త:

కడప పట్టణం బెల్లం మండి వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ నిమిషాంబ దేవి అమ్మవారిని శుక్రవారం ఆషాడ మాసం చివరి శుక్రవారం విశేష అభిషేకాలు, అలంకరణలు గావించి కుంకుమార్చనలు చేసి తీర్థ ప్రసాదాలు సమర్పించారు.

## పౌష్టికాహారంతోనే గర్బవతులకు ఆరోగ్యం : ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



పౌష్టికాహారంతోనే గర్బవతులకు సంపూర్ణ ఆరోగ్యమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం ఐసిడిఎస్ కార్యాలయంలో గర్బవతులక పౌష్టికాహారం పంపిణీ, పిల్లలకు సంబంధించి పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు గర్బవతులకు, తల్లులకు విధిగా పంపిణీ చేయాలన్నారు. అనంతరం ఆరునెలల చిన్నారికి అన్నప్రసాదం చేశారు. జిల్లాపరిషత్ హైస్కూల్‌లో మద్యాహ్న బోజనం తినేందుకు డైనింగ్‌హాలు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అదే విధంగా రూరల్ మండలం వేంపల్లి ప్రభుత్వ పాఠశాల నందు గాంధీ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూములను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందేందుకు గాంధీ గ్రామీణాభివృద్ధిసంస్థ డిజిటల్ క్లాస్‌రూములను ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయినుంచి సాంకేతిక విద్యపై పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఎం జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్, నాయకులు వేణు, జీవినాయుడు, గట్టురాజా, సుబ్రమణ్యం నాయుడు, కిషోర్‌నాయుడు, మాజీ జడ్పిటిసి రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇనిపెంట కెవికెలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహణ

-శాస్త్రవేత్తలు మిరప సాగుపై రైతులకు పలు సలహాలు సూచనలు -స్వర్ణోత్సవ వేడుకలకు అధ్యక్షత వహించిన డాక్టర్ డి కరుణశ్రీ





**మైదుకూరు రూరల్, ఆగష్టు 2,ప్రభాతవార్త:**
కృషి విజ్ఞాత కేంద్రం ఒనిపెంట నందు కెవికె స్వర్ణత్సోవ వేడుకలు ఘనంగా నిర్వహణ, కార్యక్రమమునకు డాక్టర్ డి కరుణశ్రీ, విస్తరణ సంచాలకులు, డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వారు అధ్యక్షత వహించారు. డాక్టర్ కరుణశ్రీ తన అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ 1974 మార్చి 1వ తారీఖున పాండిచ్చేరిలో ఈ కృషి విజ్ఞాన కేంద్రం మొదటిగా స్థాపించబడినదని వ్యవసాయ తత్స సంబంధిత విభాగాలన్నిటిని ఒకే గొడుగు కిందకు చేర్చి రైతుకు కావాల్సిన సేవలు అందించడమే కెవికె ల లక్ష్యమని వివరించారు. డాక్టర్ హరణి శాస్త్రవేత్త పశు వైద్య విభాగం,కెవికె కళ్యాణదుర్గం,కెవికె టార్చ్ ర్యాలీ సందర్భంగా టార్చ్‌ను డాక్టర్ ఎం బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి కెవికె ఒనిపెంటకు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు టార్చ్ అందించడం జరిగింది.తదనంతరం కార్యక్రమంలో డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాలకృష్ణ గారి నిర్వహణలో సి ఎస్ ఎస్ ఎం ఐ డి హెచ్ ప్రాజెక్టులో భాగంగా మిరప సాగు పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణ శ్రీ ప్రతాపరెడ్డి,డాక్టర్ బాలకృష్ణ,డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ రజని, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ బి ఎస్ కాంతి శ్రీ లచే మిరప సాగు బుక్లెట్ ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ నాగలక్ష్మి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఏ.రజిని,సీనియర్ శాస్త్రవేత్త,మిరప సాగులో యాజమాన్య పద్దతులు, మిరపలో కోత మరియు కోత అనంతరం పరిజ్ఞానముపై సమగ్రంగా రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో 84 మంది రైతులు పాల్గొని వి.యవంతం చేశారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్





**రాయచోటి, ఆగస్టు 2, ప్రభాతవార్త:**
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధా) ఆధారిత ఉద్యోగ ఉపాధి అవకాశాలపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ప్రొఫెసర్ డా.టి.మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన హాజరైన విద్యార్థినీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ తెలివైన సొంత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉన్న ప్రోగ్రాం ఆధారంతో నడిచే కంప్యూటర్లకు సంబంధించిన ఇంజినీరింగ్ విజ్ఞానమే కృత్రిమ మేధా అని వివేకానికి సవాలుగా ఉన్న సమస్యలను పరిశీలించి ఉత్తమ పరిష్కారాలనఉ రాబట్టడమే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ లక్ష్యమని అభిప్రాయపడ్డారు. ఈ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి వెబ్ డెవలప్‌మెంట్ కార్యాన్ని సులువుగా వివిధ అంశాలను పొందుపరుస్తూ అభివృద్ధి పరచవచ్చని వివరించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అన్ని రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులు తతీసుకొస్తుందని సాధారణ పరిస్థితుల్లో మనుషులు ఆలోచించని రీతిలో కూడా కంప్యూటర్లను ఆలోచించగలిగేలలా చెయ్యడం కృత్రిమ మేధ పరిశోధకుల లక్ష్యమని పేర్కొన్నారు. విజన్ సిస్టం, స్పీచ్ రికగ్నిషన్ రోబొటిక్, డేటా ఇంజినీర్, డెటా మైనింగ్ వంటి రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తోందని కావునా విద్యార్థినీ విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంశంపై నిర్వహించే వర్క్‌షాపులను, సెమినార్లను సద్వినియోగం చేసుకొని అత్యధిక వేతనం గల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజారక్షణే ధ్యేయంగా పనిచేస్తా

**పులివెందుల, ఆగస్టు 2, ప్రభాతవార్త ః**

పులివెందుల పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో పోలీసు సబ్ డివిజన్ డీఎస్పీగా బుక్కే మురళీనాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా కల్యాణిడ్యాం పోలీసు ట్రైనింగ్ కేంద్రంలో పనిచేస్తున్న మురళీనాయక్ పులివెందులకు బదిలీ అయ్యారు. శుక్రవారం పులివెందులలో బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ మురళినాయక్‌తో వార్త ప్రతినిధి మాటమంతి కలపగా ఆయన మాట్లాడుతూ ప్రజల యొక్క రక్షణే ప్రథమ ధ్యేయంగా పనిచేస్తున్నానని, రాజకీయ పార్టీ నాయకులను, అన్ని సామాజిక వర్గ నాయకులను కలుపుగోలుగా ఉంటూ ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు కల్పించడమే నా అభిమతం అన్నారు. ఈ స్టేషన్ పరిధిలోని గత రికార్డులను పరిశీలించి ఏ విభాగంలో అయితే క్రైమ్ రేటు ఎక్కువగా ఉందో దానిపైన ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. మట్కా, జూదం, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిగా పెట్టి వాటిపైన ఉక్కుపాదం మోపి వాటిని అరికట్టి ప్రజలను ప్రశాంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీని సబ్ డివిజన్‌లోని వివిధ సీఐ, ఎస్సైలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా తెదేపా తెలుగు యువత కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి డీఎస్పీని కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## తల్లిపాల వలన రోగనిరోదక శక్తి పెరుగుతుంది

**బద్వేలు, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

బిడ్డకు పాలు ఇవ్వడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని తొట్టిగారిపల్లె వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ పేర్కొన్నారు. శు క్రవారం మండలంలోని తొట్టిగారిపల్లె, తిరువెంగళాపురం గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలలో శుభ్రతపై కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు డబ్బాపాలు అలవాటు చేయరాదన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉంటారన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రతతో వివిధ అంటు వ్యాధులకు దూరం కావచ్చన్నారు. వాతావరణంలో మార్పు రావడం వలన ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలోసీహెచ్ఓ చంద్రావతి, సూపర్‌వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్లు జనార్థన్‌రావు, మహమ్మద్ ఖాసిం, శ్రీరాములయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి

**పోరుమామిళ్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :**
పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శుక్రవారం పోరుమామిళ్ల ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక దృష్టిసారించాలని, పరిశుభ్రత లోపం కారణంగా ప్రజలు వ్యాధులు బారినపడే అవకాశం ఉంది కావున ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అనంతరం పలు ప్రజా సమస్యలపై ఈ సమావేశంలో చర్చించి కిందిస్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి, టేకూరుపేట సర్పంచ్ రమణారెడ్డి, వైఎస్ ఎంపీపీ బాష పోరుమామిళ్ల గ్రామ మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, చిత్తారవి ప్రకాష్‌రెడ్డి, చెన్నురాజశేఖర్ ఇతర సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

**పోరుమామిళ్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రిని శుక్రవారం నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ సుధ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును, వారి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులతో మాట్లాడడి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, టేకూరుపేట సర్పంచ్ రమణారెడ్డి, వైఎస్ ఎంపీపీ బాష తదితరులు పాల్గొన్నారు.

## రంగసముద్రం పంచాయతీ నాయకులను కలిసిన ఎమ్మెల్యే

**పోరుమామిళ్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

పోరుమామిళ్లలో బ్లెస్డ్ బ్రయాన్ అనాథాశ్రమంలో ఏర్పాటు చేసిన రంగసముద్రం పంచాయతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే డాక్టర్ సుధ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు వీచినా తన ప్రత్యర్థులు పోరుమామిళ్ల, మరియు రంగసముద్రం పంచాయతీకి చెందిన వారైనప్పటికీ తనపై నమ్మకంతో 500 ఓట్ల మెజార్టీని ఈ ప్రాంత ప్రజలు అందించడం ఎన్నటికీ మర్చిపోలేనన్నారు. అనంతరం రంగసముద్రం పంచయతీ సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రెండవసారి బద్వేలు నియోజకవర్గం శాసనసభ్యురాలిగా ఎన్నికైన సుధకు ప్రత్యేక అబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీలుమహబూబ్ పీరా, జల్లి చంద్రాయుడు, యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్‌రెడ్డి, చాపాటి సాయి నారాయణరెడ్డి, శివ, మురళి, నాగేంద్రప్రసాద్, పాల శ్రీనివాసులు తదితరులు పాల్గొని ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

## వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు

**రామాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉత్తమ వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని లక్కిరెడ్డిపల్లె డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.జయరాణి పేర్కొన్నారు. శుక్రవారం రామాపురం మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ గొల్లపల్లె గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ప్రసంగించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడకం ద్వారా అధిక పెట్టుబడి తగ్గించి ఎక్కువ దిగుబడి సాధించవచ్చన్నారు. రైతులకు తెగులు, మందుల వాడకం తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి నాగమణి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లి ముర్రుపాలు అమృతంతో సమానం

**రామాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు అమృతంతో సమానమని లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ సీడీపీవో వై.పద్మావతి అన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ కుమ్మరపల్లి పంచాయతీ మిద్దకాడపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు బిడ్డకు పట్టడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి తల్లికి రొమ్ము క్యాన్సర్ గర్భకోశ క్యాన్సరు రాకుండా నివారించుకోవచ్చన్నారు. బిడ్డకు తల్లులు ఏవిధంగా పాలు పట్టాలని అనే విషయాలపై సూచనలు చేశారు. బిడ్డకు ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తులసమ్మ, పద్మజారాణి, హుసేనమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆ అవినీతి అధికారిపై విచారణ చేపట్టాలి

**కడప కార్పొరేషన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

వైసీపీ పాలనలో కడప ఎమ్మార్వోగా సుధీర్ఘ కాలం పని చేసి మాజీ మంత్రికి ప్రభుత్వ స్థలాలు కట్టబెట్టి అవినీతికి తెరలేపారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డి ఆరోపించారు. శుక్రవారం కడప భాజపా కార్యాలయంలో విలేకరులతో సుబ్బారెడ్డి మాట్లాడుతూ కడప తహసీల్దారు కార్యాలయం వెనక ఉన్న దేవి దేవతల విగ్రహాలను అప్పటి ఎమ్మార్వో ఆధ్వర్యంలో కూల్చివేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. హిందూ సంఘాలు, వీహెచ్‌పీ, భాజాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టామని టీడీపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డిలు మద్దతుగా రావడం జరిగిందని గుర్తు చేశారు. వైసీపీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించి అడ్డంగా దోచి పెట్టిన వ్యక్తి కమలాపురం ఎమ్మార్వోగా నియమించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఆ అవినీతి అధికారిపై సీఐడీ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకుడు సురేంద్ర పాల్గొన్నారు.

## గోవులకు సకల సదుపాయాలు ఏర్పాటు చేస్తాం

**కడప కార్పొరేషన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**
సాక్షాత్తు పరదేవత స్వరూపిణి అయిన గోవులను సురక్షితంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కడప నగరకాలక ం‌స్థ ఇన్‌ఛార్జి కమిషనర్ రాకేష్ చంద్ర అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం మార్నింగ్ మిషన్‌లో భాగంగా కడప శివారు ప్రాంతంలో ఉన్న గోశాలను ఇన్‌ఛార్జి కమిషనర్ సందర్శించారు. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. గోవులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గోశాల సి బ్బందిని ఆదేశించారు. ఆవులకు మేత, వాటికి తాగడానికి నీరు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోశాల సిబ్బంది, ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## యాచకురాలికి అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**
స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని మహిళా భిక్షాటన చేస్తూ మరణించగా అం త్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో స్థానిక పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిం దూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటు వంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, కృప ఆగ్నీ షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్‌బాబు, సురేష్ తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మైనార్టీ హక్కుల పరిరక్షణ కోసం కృషి

**రాజంపేట అర్బన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**

మైనారిటి హక్కుల పరిరక్షణ కోసం అంకిత భావంతో కృషి చేస్తానని ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అబూబకర్ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారము సున్నపురాళ్లపల్లెలో మస్తాన్, చప్పలి రసూల్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మైనారిటి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అబూబకర్ మండెం, రాజంపేట నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు ఎస్.కె కరీం, అష్రఫ్ ఖాన్, గగ్గుటూరి రెడ్డి బాష, ఖాదర్ బాష, సిద్దిక్, గగ్గుటూరి బాబు, బాబన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఇటివల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన అబూబకర్‌ను రాజంపేట నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడుగా నియమితులైన ఎస్కే అబ్దుల్ కరీంను సత్కరించారు.

## ఆర్టీసీ బస్సు బస్టాండ్లోకి వచ్చేట్టు చర్యలు తీసుకోండి

**లక్కిరెడ్డిపల్లె, ఆగష్టు 2, ప్రభాతవార్త:**

లక్కిరెడ్డిపల్లెలో ఆర్టిసి బస్టాండ్ ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు కావస్తున్న ఆర్టిసి బస్సులు బస్టాండ్లోనికి రాకుండా లాగే వెళ్లిపోతున్నాయని ఆర్టిసి బస్సులను బస్టాండ్లోకి మళ్లించాలని బిజెపి సీనియర్ నేత క్రిష్ణ శుక్రవారం మంత్రి మండిపల్లె రామ్ ప్రసాదు రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ మద్యకాలంలో ఆర్టిసి బస్టాండ్ మరమ్మత్తులు చేయించారని అందులో మరుగుదొడ్లు, చుట్టూ కాంపౌండ్ ప్రయాణికులకు వసతులు కల్పించి బస్సులను బస్టాండ్లోపలికి వచ్చేటట్లు చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె మూడురోడ్ల కూడలిలో ఎండకు,వర్షానికి తడుస్తూ బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని, ఆర్టిసి బస్టాండ్లో వసతులు ఏర్పాటు చేసి బస్సులను బస్టాండుకు మళ్లించాలని మంత్రి కోరారు. అంతే కాకుండా ప్రొద్దటూరు నుంచి లక్కిరెడ్డిపల్లె మీదుగా బెంగళూరికి బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరామని క్రిష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జయచంద్రనాయుడు పాల్గొన్నారు.

## నక్షత్ర తాబేలు ప్రత్యేక్షం

**రామసముద్రం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని దగువపేటలో వెలసి ఉన్న శ్రీ చంద్రశేఖర్‌స్వామి ఆలయకోనేరులో శుక్రవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు బాలస్వామి శ్రీచంద్రశేఖర్‌స్వామికి అభిషేకం నిర్వహించేందుకు కోనేరులో జలాలను తీసుకెళ్ళేందుకు అర్చకులు కొనేరులోకి రాగా కొనేరులో మెట్లపైన ప్రత్యక్షమైన నక్షత్ర తాబేలును చూసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నక్షత్ర తాబేలుకు భక్తులు పసుపు కుంకం పెట్టి పూజలు నిర్వహించి కొనేరులో వదలిపెట్టారు.

## చిన్నారులకు సకాలంలో అన్ని టీకాలు అందించాలి

**పీలేరు, ఆగస్టు 02 ప్రభాతవార్తః**

చిన్నారులకుసకాలంలో అన్ని టీకాలు సరైన ఉష్ణోగ్రతలు సురక్షితంగా ఇప్పించడమే మనం శిశువలకుఇచ్చే మొదటి జన్మదిన కానుక అని జిల్లా వ్యాధి నిరోదక టీకాల నిర్వహణాధికారిణి డాక్టర్ ఉషశ్రీ సిబ్బంది సూచనలు ఇచ్చారు. శుక్రవారం మండలంలోని తలపుల పీహెచ్‌సని డాక్టర్ ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా డాక్టర్‌మాట్లాడుతూ వ్యాక్సిన్ ను భద్రపరచడానికి ముఖ్యమైన మార్గదర్శకాల్లో భాగంగా వ్యాక్సిన్ నిల్వ ఉంచాల్సిన సరైన ఉష్ణోగ్రతలు, సెషన్‌కు రోజువారి ఖర్చు, అయ్యే వ్యాక్సిన్ మిగిలిన నిల్వలు పరిశీలించి స్థానిక సిబ్బందికి ప్రస్తుతం అమలవుతున్న జాతీయ ఆరోగ్యసేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటి రూపకల్పనకు అవసరమగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్, హెల్త్ ఎద్యుకేటర్ కొండయ్య, ప్రభావతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సారూ.. కాస్త పట్టించుకోండి..

**రాయచోటి, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

రాయచోటి డివిజన్ ప్రాంతంలోని వీరబల్లి మండలం ఈడిగపల్లెకు సమీపాన తూర్పు పల్లిలో విద్యుత్తు సమయం గత కొంత కాలంగా కూలేందుకు సిద్ధంగా ఉందని ఎంత మంది విద్యుత్తు అధికారులకు తెలిపినా ప్రయోజనం లేదని సారూ.. కాస్త పట్టించుకోండంటూ ఆ పల్లె వాసులు వాపోతున్నారు. వర్షం వచ్చినా ఫోను డ్యామేజీ కావడంతో విద్యుత్తు షాక్‌తో పాటు ఇంటిపై కూలిపోయే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని విద్యుత్తు స్తంభాన్ని మార్చాలని లేనట్లయితే తమకు ప్రమాదం ఉందని ఆ పల్లెలోని పోలు సమీపాన ఉన్న ప్రజలు వాపోతున్నారు.

## ఎంఐజీ లేఔట్‌ను పరిశీలించిన మంత్రి మండిపల్లి

**రాయచోటి, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్మిస్తున్న ఎంఐజీ లేఅవుట్ పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఎంఐజీ లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న ఎంఐజీ లేఅవుట్‌లో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్‌వో ప్లాంటుకు మరమ్మతులు చేపట్టాలి

**బ్రహ్మంగారిమఠం, ఆగస్టు 2 (ప్రభాతవార్త):**

మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఆర్‌వో ప్లాంటు పనిచేయక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, టీడీపీ మండల నాయకులు శ్రీయపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి (బంకుశ్రీను)తో కలసి ఆర్‌వో ప్లాంట్‌ను, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు శ్రీయపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి (బంకుశ్రీను) మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల విద్యార్థులందరూ పేద విద్యార్థులని వారికి ప్రభుత్వం మౌలిక సదుపాయాలను అందించాలని అక్కడ ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకువాలన్నారు. అలాగే పాఠశాలకు తనవంతు కృషిగా 20 కుర్చీలను వితరణగా అందిస్తానన్నారు. ఆర్‌వో ప్లాంటు విషయాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం సునీల్‌కుమార్ మాట్లాడుతూ కస్తూరి రిబా పాఠశాలలో ఆర్‌వో ప్లాంటు చెడిపోయి చాలా రోజులు అవుతుందని, బయట నుంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఈ సమస్యలను పైఅధికారుల దృష్టికి, పాఠశాల సిబ్బంది దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఇంతవరకు స్పందన లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఆర్‌వో ప్లాంటును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రాజశేఖర్, అరవింద్ తదితరులు పాల్నొన్నారు.

## స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరం కరపత్రాల ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు జిన్నా రోడ్డులోని ఎంపీజే కార్యాలయంలో "కడప కల్పవృక్షం స్టీల్ ప్లాంట్‌ను సాధించుకుందామా? వదులుకుందామా?" అన్న కరపత్రాన్ని స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరం నేతలు శుక్రవారం విడుదల చేశారు. విభజన బిల్లులో పేర్కొన్న కడప ఉక్కు హక్కును సాధించుకోవడమే లక్ష్యంగా స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరం ఏర్పాటుచేసినట్లు కన్వీనర్ ఖలందర్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు మొదలుకొని, అది పూర్తయేంతవరకు ఈ సంస్థ ఎంతో క్రియాశీలకంగా, ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని, కడప గడప గడపకు కరపత్రాన్ని చేరవేస్తామని, అందరిని కలుపుకొని, అందరి సంపూర్ణ సహకారంతో కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపడం లేదని, అందువల్లనే స్టీల్ ప్లాంట్ నిర్మాణ దిశగా ఈ సంస్థ పనిచేయనుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీజే సంస్థ సభ్యుల సహకారం స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరంకు ఉంటుందని, స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరం కో కన్వీనర్ ఎంపీజే సలీం అన్నారు. స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరంకు మన ప్రజా సేవాసితి పూర్తి సహకారాన్ని అందిస్తుందని, స్టీల్ ప్లాంట్‌కి గతంలో టిడిపి ప్రభుత్వం శంఖుస్థాపనచేసిందని గతంలో స్టీల్ ప్లాంట్‌కై పోరాటం చేసిన సీఎం రమేష్ ఎంపీగా ఎన్నిక కావడంతో పాటు, అలాగే బిటెక్ రవిని, సీఎం చంద్రబాబు నాయుడుని కూడ కలిసి స్టీల్ ప్లాంట్‌ను సాధిస్తామని సంఘ సేవ అయూబ్ ఖాన్ అన్నారు. కడప జిల్లాలో కార్మికులు, శ్రామికులు ఎక్కువగా ఉన్నారని, ఉద్యోగాలు చేసేవాళ్లు చాలా వరకు దూర ప్రాంతాలలో నివసించే దుస్థితి ఉందని, ఈ దుస్థితి పోవాలంటే స్టీల్ ప్లాంట్ రావాలని కో కన్వీనర్ కుళాయప్ప అన్నారు. యువతకు ఆధారం, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష దాకా ఉద్యోగ అవకాశాలు ఉన్న స్టీల్ ప్లాంట్‌ను ఎలాగైనా సాధించుకోవాలని, ముఖ్యంగా బీటెక్ చేసిన విధ్యార్థులకు స్టీల్ ప్లాంట్ కల్పవృక్షంగా ఉంటుందని ఐఓయం షఫీ అన్నారు. ఈ సమావేశంలో ఎంపీజే పట్టణాధ్యక్షులు హుస్సేన్ బాష, జిల్లా అధ్యక్షులు జాకీర్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.